# కల్పన

ఇంటిముందు షామియానా వేసి కుర్చీలు వేయించారు. చుట్టపక్కాలకు కబురు పంపారు. తెలిసిన వాళ్ళు వచ్చిపోతున్నారు. గేటుముందు ఓ మొద్దు కాలుతూయుంది. వరండా నిండా జనం. దర్వాజా ఎదురుగా వెలుగుతున్న ఓ నూనె దీపం. పరిచిన గడ్డి మీద ఓ చలనం లేని శరీరం. దానిపైన కప్పిన తెల్లని గుడ్డ.

''ఏం జరిగింది''అక్కడ నిలుచున్నవాళ్ళు ఒకరి ముఖాలు మరొకరు చూసుకుంటూ అడుగుతూ వున్నారు.

'' ఎట్ల జరిగింది ''

'ఏమో' అనే మౌనపు చూపులు.

''పాపం ఎంత మంచివారు, ఎవరినీ పల్లెత్తు మాట అనకపోయేది'' అంది ఇంటికి కొంతదూరంలో వున్న కిరాణపు కొట్టావిడ.

ఈమధ్యనే కొత్త ఇల్లు కట్టించుకున్నాడు. ఆ ఇంట్లో ఎక్కడేముండాలో భార్య దగ్గరుండి అన్నీ వసతులు కల్పించింది. తన కోసం ఒక పూజగదిని కట్టించుకుంది. అసలు ఆమె పేరే కల్పన. పేరుకు తగ్గ మనిషి.

కల్పనకు ముప్పయి ఐదేండ్లకే ముండమోపు కాలమొచ్చినందుకు అక్కడికొచ్చిన ఆడవాళ్ళంతా ముక్కు చీదుతున్నారు. ఆయనతో దగ్గరగా తిరిగినపేకాటరాయుళ్ళు దగ్గరుండి అంత్యక్రియల ఏర్పాట్లు చూస్తున్నారు. క్లాస్‌మేట్స్ అందరూ వార్త తెలిసిన దగ్గర్నుండీ గ్లాసులో విస్కీ పోసి సోడా కలిపి అలా పక్కకు వుంచుతూ ''ఇది రాజు కోసం'' అంటూ తాము తాగుతూ వున్నారు. మధ్య మధ్యలో ఇంటికొచ్చిన వాళ్ళను పట్టుకెళ్ళి- ''రాజు మనకింక లేడు. తీసుకోండి. ఆయన ఆత్మ శాంతిస్తుంది'' అంటున్నారు ఫ్రెండ్స్.

''రాజు ఈ బ్రాండ్ కాదురా తాగేది'' అన్నాడు అప్పుడే వచ్చిన వ్యక్తి.

'నేను తెప్పిస్తాగా '' అంటూ జేబులో చేయి వుంచి తీశాడు. వైటాల్ వచ్చేసింది. అంతే గ్లాసులు ఖాళీ చేస్తూ మళ్ళీ - మళ్ళీ నింపుతూనే వున్నారు. అందరికి రాజు గుర్తొచ్చాడు. 'అదిగో రాజు వచ్చాడు. సీటు ఇవ్వండి' అని భోరున ఏడుస్తూ వున్నారు. ఏడుచుకుంటూనే చావు పందిట్లోకి వచ్చి కూర్చున్నారు. వచ్చి పోయే వాళ్ళు వీళ్ళని చూసి 'పాపం ' అనుకుంటూ పోతున్నారు.

భార్య తల దగ్గర కూర్చుంది. ఒకకాలును భూమి మీద ఉంచి, మరొక కాలును

మోకాలు దగ్గర మడిచి దానిపై తల ఆనించి ఏడుస్తూ వుంది. పక్కన్నే పదే
కుళ్ళి ఏడుస్తు వుంది.

కల్పన కళ్ళను మధ్య మధ్య వత్తుకోవడం వల్ల కాటుక చెదిరి రెప్పల చు
ను అద్దినట్టుంది.

''అమ్మా పిల్ల గుండె పగులుతది. మీరే అట్లా ఏడిస్తే ఎట్లా . ఏడిస్తే
తిరిగొస్తాడా ?'' అంది ఓ పెద్దావిడ.

'అవును రాడు 'అన్నట్టు వినిపించింది కల్పన చెవుల్లో. ఒక్కసారి భర్త
చూసింది. తొందరగా తీసేస్తేనే మంచిది అనుకుంటున్నప్పుడే 'రాత్రి చ
వాసన పట్టేస్తది. తొందరగా పారెయ్యాలి కానీయండి' అంటూ బ్యాండ్ వా
కట్టేవాళ్ళతో మాట్లాడుతూ ఏర్పాట్లు చేస్తూవున్నాడు. అది చూసిన అక్కడు
వాళ్ళ కుటుంబానికి దగ్గరి వ్యక్తి అయివుంటాడు అనుకుంటు వున్నారు. అతని

నలుగురు నాలుగు రకాలుగా అంటున్నారు. తాగుడే ముంచిందని ఒకరు, అ
తాపి తాపి చంపాడని మరొకరు. ఎవరి నోరు ఎవరు మూస్తారు.

కల్పన ప్రసాద్ వైపు చూడటం లేదు. తనకు తెల్సు, ప్రసాద్ తన భర్తకు
తాగించి పడుకోబెట్టి పోయేవాడు. మొదట్లో మొరో మొరో మొత్తుకుంది.
ఆమె ఏమీ అనలేకపోయింది. తానూ కాస్త పుచ్చుకోవడం మొదలుపెట్టింది. కో
చుర్ మంది. రాను రానూ వంటినిండా పాకే మత్తు మంచిగనిపిస్తూ వచ్చి
పూజ గదిలో ఓ గంటసేపు విస్కీతో అర్చన జరిపేది. ఆ తరువాత
కళ్ళకద్దుకునేది. ప్రసాద్ ఆర్.టి. వో ఆఫీసులో పని చెయ్యడం వల్ల పైసలే పై
వచ్చిన పైసలు వుట్టిగనే ఖర్చయ్యేవి.

రాజు ప్లాటు కొనుక్కున్నాడు. అత్తగారు కొంత ఆదుకున్నారు. మొ
కల్పన పేరు మీద వుంది. పేకాట ఫ్రెండైన బ్యాంకు మేనేజర్ మధు సహాయ
బిల్డింగ్ అప్పు కూడా దొరికింది. అట్లా పరిచయమైన మధు రోజూ పేకాట ఆ
వచ్చి పోయేవాడు.

పైసలున్న మనిషి ఆరోగ్యంగా వుంటాడు. ఆరోగ్యంగా ఉన్న మని
వుంటాడు. అందంగా వున్న మనిషికి అందరూ ఆకర్షితులౌతారు. నా
నిండిన మధుకూ అదే జరిగింది.

రాజు చనిపోయింది తెలిసి మధు వచ్చాడు. కాసేపు మౌనంగా శ
నిలుచున్నాడు. ఆ ఇంట్లో నిండి ఖాళీ అయిన గ్లాసులు, ఆడిన పేక ము
పారేసిన సిగరెట్ ముక్కలు గుర్తొచ్చాయి. అవన్నీ గుర్తుకు రాగా ఓసారి

చూసి బయటికొచ్చి నిలుచున్నాడు. అప్పుడప్పుడు పూజగదిలో తాను కృష్ణుని బొమ్మమీద చల్లిన పూలు గుర్తొచ్చాయి. కల్పన వంచిన తీర్థం నోట్లో పెట్టిన ప్రసాదం గుర్తొచ్చింది. సరిగ్గా రాజు బాత్‌రూంలోకి వెళ్ళినప్పుడు కల్పన పూజగదిలోకి వెళ్ళి తలుపులు దగ్గరకి వేసుకునేది. పూజ టైంలో మధు వస్తే నేరుగా పూజగదిలోకి వెళ్ళి ప్రసాదం పెట్టిచ్చుకొని బయటికొచ్చేవాడు. అప్పుడతను ఎంతో ఉత్సాహంగా వుండేవాడు. అతన్ని చూసి రాజు ' ఆ నుదుట గంధం బొట్టు, దానిపై కుంకుమ బొట్టు, పరమ భక్తుడు' అనుకొనేవాడు.

'రాజు చావుకు ఈయన కూడా ఓ కారణమే' అని కొందరు ఆడవాళ్ళు అనుకుంటున్నారు.

" తమకైతే ఎలాంటి లోన్లు ఇవ్వలేదమ్మా, అయినా ఏమొద్దు తల్లీ! లోను ఇచ్చి లోపలికి వస్తాడు. పాపం కల్పననైతే కళ్ళల్ల పెట్టుకుండట" అంది ఎదురింటావిడ అతనివైపు ఓ మాదిరిగా చూస్తూ.

"తలుపులు తెరిచి వుంచితే ఎవరైనా ప్రవేశిస్తారు. మూసి వుంచితే ఎట్లా వస్తారు?" కల్పనవైపు ఓరగా చూస్తూ నిష్ఠూరంగా అంది మరో ఆవిడ. ఎవరూ మాట్లాడలేదు.

డప్పుల చప్పుడైంది. శవాన్ని లేపారు. నలుగురు పాడెను భుజాలపై వుంచారు. మరో ఇద్దరు చేరారు. ఆ తరువాత శ్మశానవాటిక వైపు నడిచారు. ముందు చిన్నదాని చేతికి ముంత ఇచ్చారు. వెనుక భార్య, అందరు దుఃఖభరితులై నడుస్తూ వున్నారు.

శవయాత్ర సాగింది. దింపుడు గల్లం దగ్గర దిగింది.

పదవ రోజున పెద్ద కర్మ జరిగిపోయింది. రావల్సిన వాళ్ళంతా వచ్చి పోయారు. ఆ తరువాత అంతవరకు తనతోపాటున్న తల్లితండ్రి ఆరోజే వెళ్ళిపోయారు. కల్పన ఒంటరిదైంది. పాప బడికి పోతూ వుంది. భర్త ఆఫీసులో రికార్డ్ అసిస్టెంట్‌గా ఆమెకు పోస్టింగ్ ఇచ్చారు. అదీ లోకల్ ఆఫీసులోనే.

సాయంత్రం వేళ బియ్యంలోని రాళ్ళను ఏరివేస్తూ -

' రేపు ఆఫీసుకు వెళ్ళాలి. విధవరాలుకు బొట్టు, గాజులు, పూలు వుండవు కదా .

" ఎందుకుండవు ? మరి ఐబి ఆఫీసులో పనిచేసే ఆవిడ రంగుల బొంగరంలా వస్తుంది ఆవిడ విడోనే. యమ్మార్వో ఆఫీసులో పనిచేసే సుశీల ? నిండైన వళ్ళు, వీపు కనిపించే రవిక, పెద్ద పెద్ద కళ్ళు, మంచి కట్టుబొట్టుతో ముత్తైదువ లాగ వస్తుంది, ఆమె విడోనే కదా. అట్లనే ఎక్సైజ్ ఆఫీసులో రజని వేషం ఇక చెప్పలేం. ఆ అలంకరణను చూసి వాళ్ళ వెనక ఎంతో మంది తిరుగుతుంటారు. ఆ కట్టు-బొట్టు చూసి ఇళ్ళాళ్ళు ఎవరైనా ఈర్ష్య పడి ఏమన్నా అంటే -

''మేము రోజూ ఆఫీసుకు వెళ్ళాలి కదా , అట్ల వుండక '' అంటారు.

'' భర్తలు బతికున్నప్పుడు రబ్బరు స్లిప్పర్లు ! ఇప్పుడు ఎత్తు చెప్పులు.

మామూలు జాకెట్ పోయి మాచింగ్ జాకెట్లు.

నుదుట బొట్టు బిళ్ళా, గోళ్ళకు పెయింట్సు.

తాను మాత్రం విధవలాగా ఎందుకు వెళ్ళాలి ? '' అంటూ తలనిండా ఆలోచనలే.

*　　*　　*

మరునాడు ఆఫీసుకు వెళ్ళటానికి తయారయింది. గతంలో ఎన్నడూ అలా తయారు కాలేదు. ఎత్తు చెప్పులు, కుడి చేతికి గాజులు, ఎడమ చేతికి వాచ్. ఆమె ఆఫీసుకు వెళ్ళింది.

ఆఫీసువాళ్ళు ఆశ్చర్యంగా చూశారు. ప్రసాదుకు మాత్రం ఆమె అట్లా రావడం ఇష్టం లేదు. నొసలు చిట్లించుకున్నాడు. చికాకుగా అటు ఇటూ తిరిగాడు.

అటెండెన్స్ రిజిస్టర్‌లో కల్పనతన పేరు ముందు సంతకం చేసింది.

'ఇపుడు తాను ఓ ఉద్యోగి.'

రోజూ ఆఫీసుకు వెడుతుంది. అమ్మాయి బడికి వెడుతూనే వుంది. కొన్నాళ్ళకు అందరు రాజును మరిచిపోయారు. అమ్మాయి పదవతరగతి పాస్ అయినప్పుడు తండ్రి పటం దగ్గర చేతులు జోడించి కాసేపు మౌనంగా నిలుచుంది.

పరిక్ష పాస్ అయినందుకు ప్రసాదు స్వీట్స్ తెచ్చాడు. అయిష్టంగానే అందుకుంది. మధు అంకుల్ కొత్త బట్టలను బహుకరించాడు. ఇష్టంలేదు, కానీ తీసుకోక తప్పలేదు. ఎదురింటి స్టూడెంట్ కుర్రోడు 'కంగ్రాట్స్' చెప్పాడు. అతని ముఖం చూడకుండానే 'థాంక్స్' అంది. సాయంత్రం మళ్ళీ వచ్చి 'మీకు కంగ్రాట్స్ ఆంటీ, మీరు శ్రద్ధగా చదివించారు ' అని కల్పన కళ్ళల్లోకి ఓరగా చూస్తూ ఆమె చేతిని కనపడని కసితో నొక్కాడు. తల్లి చేతిని అలా నొక్కేది చూసిన రజని తల దించుకుంది.

ఆ తరువాత వేసవి సెలవులొచ్చాయి. రజని తన అమ్మమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళింది.

కల్పనకు కలిసొచ్చింది. హాయిగా వుంది. ఆనందంగా గడుస్తుంది.

రజని రెండునెలల తరువాత తిరిగి వచ్చేసింది. ''గుంటూరులో ఇంటర్ చదవమంది.

తల్లి '' ఎంసెట్‌కు ఎక్స్‌ట్రా కోచింగ్ ఇస్తారు కనుక ఎంత ఖర్చు వచ్చినా ఫరవాలేదంది''. కల్పన తలంపు ప్రకారం రజని గుంటూరులోని రెసిడెన్సియల్ కాలేజీలో చేరింది. 'ఓ రకంగా ఏ టెన్షన్ లేకుండా పోయింది' అనుకుంది రజని.

అనుకున్న ప్లాను నెరవేరినందుకు కల్పన సంతోషించింది. తనకు జూనియర్

అసిస్టెంట్‌గా ప్రమోషన్ వచ్చింది. వేశభాషల్లో మార్పు వచ్చింది.

గతంలో చప్పగా, పేలవంగా వున్న బతుకు ఇప్పుడు ఉత్సాహంగా వుంది. సెలవురోజుల్లో తనలాంటి విడో వర్కింగ్ ఉమెన్స్ కలుస్తూ, ఆలోచనలు పంచుకుంటూ, ధైర్యాన్ని పెంచుకుంటూ వుంది. స్త్రీ అంటే అబల కాదని, చలం రాతలను చర్చించుకునేవారు. అంతేకాదు, ఇప్పుడొస్తున్న ఫెమినిజం గూర్చి చర్చించుకునేవారు. కల్పనలో కరేజ్ పెరిగింది. అప్పుడప్పుడు అందరు కలిసి సినిమాలకు వెడుతుండేవాళ్ళు. అప్పుడు వాళ్ళు నవ్వుతూ తుళ్ళి రోడ్డు మీద నడిస్తే రోడ్డుకు ఇరుపక్కలా నడిచే జనం చూపులన్నీ వాళ్ళమీదే. అది గమనించి మరీ మరీ నకరాలు చేస్తూ నడిచేవారు. అలా వాళ్ళు వాళ్ళనే చూడటంతో గర్వంగా ఫీలవుతూ ఇంకా ఇంకా రెచ్చిపోయేవాళ్ళు. మగవాళ్ళే కాదు, ఆడవాళ్ళు కూడా అన్నీ చేయగలరు. సింగారంలో, శృంగారంలో మాదేపైచేయి అన్నట్టు నవ్వేవాళ్ళు. బజారులో వీళ్ళ గురించి ఒకటే టాక్. ఆఫీసుల్లో వీళ్ళను గురించిన చర్చే. వీళ్ళను చూస్తున్న ఇల్లాళ్ళ మనసు ఈర్ష్య పడేది. వీళ్ళంతా బ్యాచ్‌కు బ్యాచే నగరానికి వెళ్ళి హాలిడేస్‌ను హాయిగా గడిపి వచ్చేవాళ్ళు. లాడ్జి ఖర్చులు లాడ్జిల్లోనే రాబట్టేవాళ్ళు. మధ్యాహ్నం జామ్‌సేషన్ అటెండ్ అయ్యేవారు. తిండి, తాగుడు ఉచితం. స్పర్శ ముఖ్యం, కాళ్ళు తాకడం, భుజాలు భుజాలు రాసుకోవడం అక్కడ జరిగే శృంగార క్రీడ.

పూజగదిలో అర్చనలు ఎక్కువైనాయి. ప్రసాదుకు ప్రసాదం పెడుతూనే వుంది. 'సాయంత్రం వేళ అప్పుడప్పుడు మధు మద్యం బాటిల్‌తో వచ్చి పోతూనే వున్నాడు. భర్త వున్నప్పుడు ఎపుడన్నా దగ్గరికి వెడితే నోరంతా తక్కువ రకం మద్యం, జర్దా వాసన కలిసి కంపు కొట్టేది. అప్పుడామె చికాకుగా విసుక్కునేది. ఇప్పుడు తానే తాగుతూ వుంది. మధు తేనెలాంటి డ్రింక్ తాగుతాడు. పనికిమాలిన సారా వాసన వచ్చే డ్రింక్స్ ముట్టుకోడు. ఆ బాధ ఇప్పుడు లేదు. అంతేకాదు, ఆ రోజుల్లో బాహ్య శృంగారపు భాగ్యమే లేదాయె! పసి, కసి తప్పు సుతారపు స్పర్శలెక్కడ! ఇప్పుడు విధనైనా అయినా వివిధ అనుభూతులు. ప్రసాదు ఫరవాలేదు కానీ మధు, అబ్బా, పేరుకు తగిన మనిషి. ఆ డిగ్రీ చదివే ఎదురింటి స్టూడెంట్. అతనికి ఎక్కువ భంగిమలు తెలియవు. చెపితే చేసి చూపిస్తాడు. అన్నెంపున్నెం ఎరగనివాడు. అమాయకంగా ఆరాధిస్తూ వున్నాడు. ఆకలైనా, దూపైనా నా ఇంట్లోకే. మా మంచి కుర్రోడు.'

*　　　　*　　　　*

అమ్మాయి ఇంటర్ తప్పింది. కాలం, ఖర్చులు అన్నీ దండగ అయ్యాయని తలబాదుకుంది తల్లి. వారం గడిచిందో లేదో ఓ ప్రేమలేఖ వచ్చింది రజనికి.

దానిని తానే అందకుని బిడ్డను అనుకోకుండా నిలదీసింది.

రజని నిజం చెప్పింది.

ఓ రోజు కల్పన ఆఫీసునుండి వచ్చేసరికి రజని గుంటూరు నుండి వచ్చిన బాయ్‌ఫ్రెండ్ ఎదురుగా కూర్చుని మాట్లాడుతుంది. తనని చూసి లేచి నిలుచున్నారు. కల్పన తల వంచుకొని బాత్‌రూం వైపు నడిచింది.

శరీరంలో కంపరం పుట్టింది. కళ్ళు బైర్లు కమ్మినట్లు కాగా వాష్‌బేసిన్ పట్టుకొని తమాయించుకుంది. కాసేపు తరువాత హాల్లోకి వచ్చింది.

'' ఎవరితను'' అడిగింది.

''ఇతను, ఇతను''

'మొన్నటి ఉత్తరం -''

'' ఆ, ఆఁ, ఈయన రాసిందే''

'' ఉత్తరమే కాదు, ఇంట్లోకి కూడా వచ్చాడన్నమాట'' రోషంగా అన్నది.

'నేనతనిని ప్రేమిస్తున్నాను, ఇకముందు కూడా వస్తూ పోతూ వుంటాడు'' జంకుగొంకు లేకుండా అన్నది.

''అలా రావడానికి వీలు లేదు, కుటుంబ గౌరవ మర్యాదలు మరిచిపోకు ''

రజని వెటకారంగా నవ్వింది.

'' అంటే నీ ఉద్దేశం ?'' అడిగింది తీవ్ర స్వరంతో.

''అవి ఇంకా వున్నాయామ్మా? నాన్నగారితో పాటు అవి ఎప్పుడో గంగలో కలిసిపోయ్యినయి కదా? '' కూల్‌గా అంది.

''పూజగదిలో ప్రసాదుగాడు, పడక గదిలో మధుగాడు, ఇంకా -'' అంటూ ఆగింది. అప్పుడు అమ్మాయి ముఖంలో ఓమాదిరి ఈసడింపు బావం కదిలింది.

కల్పన కళ్ళు తిరిగి పడిపోతూ కుర్చీని పట్టుకొని కూలబడింది. ఆమె మనసు పరిపరివిధాలా పోతూ వుంది. ''అవును తన పెంపకం తప్పా ? తన ప్రవర్తన తప్పా ? అని ఆలోచిస్తూనే బయటకు అనేసింది.

'' ఏ తప్పయినా తప్పు తప్పే '' అంది రజని నేలనే చూస్తూ.

''నేను చెడిపోయాను రజని, చెడిపోయాను. కానీ నీవు చెడిపోవద్దు'' అంది ఏడుస్తూనే.

అందరి మధ్యా మౌనం చోటుచేసుకుంది.